క్లుప్తంగా

గడ్డివాము దగ్ధం

పుంగనూరు: స్థానిక సుబ్బమ్మచెరువు మొరవ వద్ద బుధవారం వేకువజామున ప్రమాదవశాత్తు సంభవించిన అగ్నిప్రమాదంలో మునిరాజు అనే రైతుకు చెందిన గడ్డివాము దగ్ధమైంది. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మంటలు అదుపు చేశారు. సుమారు రూ.20వేల విలువైన గడ్డి అగ్నికి ఆహుతైనట్లు బాధితుడు తెలిపాడు.

సచివాలయం తనిఖీ



రికార్డులు పరిశీలిస్తున్న తహసీల్దార్ శ్యాంప్రసాద్ రెడ్డి

సోమల: మండలంలోని పొదలగుంటపల్లె సచివాలయాన్ని తహసీల్దార్ శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి బుధవారం తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు పట్టిక, రికార్డులు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు నాగభూషణంరెడ్డి, ఆర్ఐ సుబుక్తుల్లా, పంచాయతీ కార్యదర్శి జైశంకర్ పాల్గొన్నారు.

కోనేటిరాయుని హుండీ లెక్కింపు

గంగవరం: కీలపట్ల కోనేటిరాయస్వామి ఆలయంలో బుధవారం హుండీ లెక్కింపు చేపట్టారు. నాలుగు నెలలకు గాను మొత్తం రూ.10.88 లక్షల కానుకలను స్వామివారికి భక్తులు సమర్పించినట్లు ఏఈఓ గురుమూర్తి తెలిపారు. కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ మునిచెంగల్రాయులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ జగేంద్ర పాల్గొన్నారు.

దండపల్లెలో 'ఫ్యామిలీ డాక్టర్'



వృద్ధురాలిని పరీక్షిస్తున్న వైద్యాధికారి

గంగవరం: పత్తికొండ పీహెచ్‌సీ పరిధిలోని దండపల్లెలో బుధవారం ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ కింద వైద్యసేవలందించారు. గ్రామ సచివాలయంలో హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసి పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. దీర్ఘకాలిక రోగులు, శస్త్ర చికిత్స చేయించుకున్న వారి ఇళ్లకు వెళ్లి ఆరోగ్య స్థితిగతులను పరిశీలించారు. కార్యక్రమంలో వైద్యాధికారి మల్లికార్జున, సిబ్బంది పాల్గొన్నారు.

పీఈఎస్ విద్యార్థుల ప్రతిభ





రుబీనీ, సఫియా ఖాన్, మొగల్‌ఫాతిమా

గుడుపల్లె: వైఎస్సార్ హెల్త్ వర్సిటీ బుధవారం విడుదల చేసిన ఫిజియోథెరపీ ఫైనలియర్ పరీక్ష ఫలితాల్లో కుప్పం పీఈఎస్ విద్యార్థులు సత్తా చాటారని ప్రిన్సిపల్ హెచ్ఆర్ కృష్ణారావు తెలిపారు. 74శాతం మార్కులతో సఫియాఖాన్, 70శాతం మార్కులతో మొఘల్ ఫాతిమా, రుబీని ఉత్తీర్ణులైనట్లు వెల్లడించారు.

సంఘమిత్రలకు ముగిసిన శిక్షణ



మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ తులసి

గంగవరం: స్థానిక వెలుగు సమాఖ్య భవనంలో వారం రోజులుగా ఆర్థిక అక్షరాస్యతపై సంఘమిత్రలకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు బుధవారంతో ముగిశాయి. డీఆర్‌డీఏ పీడీ తులసి, శ్రీనివాసన్ మాట్లాడుతూ శిక్షణలో తెలుసుకున్న అంశాలను గ్రామాల్లోని గ్రూపు సభ్యులకు వివరించాలని సూచించారు. అనంతరం ఒక్కో సంఘమిత్రకు రూ. 3వేల విలువైన ట్రైనింగ్ కిట్లు, సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఏరియా కో–ఆర్డినేటర్ హరినాథ్, ఏపీఎం నాగవేణి, ఇండియన్ బ్యాంకు మేనేజర్ అశోక్‌కుమార్, ట్రైనింగ్ కో–ఆర్డినేటర్ అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రతి మహిళ శక్తిగా ఎదగాలి

చిత్తూరు అగ్రికల్చర్: రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకుని ప్రతి మహిళ ఓ శక్తిగా ఎదిగి ఆర్థికాభివృద్ధి సాధించాలని డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ తులసి అన్నారు. బుధవారం స్థానిక టీటీడీసీ కేంద్రంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, నైహు యువ కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహిళలకు టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. ప్రాథమికంగా పట్టణ ప్రాంతాల్లో మహిళలకు ఉచితంగా నెలరోజుల పాటు టైలరింగ్ శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టమన్నారు. త్వరలోనే గ్రామీణ ప్రాంత మహిళలకు కూడా టైలరింగ్ శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలియజేశారు. అనంతరం ఆమె శిక్షణకు వచ్చిన మహిళలకు శిక్షణ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జాబ్స్ జేడీఎం సరితారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ భరత్



గృహసారథులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

గెలుపే లక్ష్యంగా సమష్టి కృషి

- సంక్షేమ ఫలాలపై క్షేత్రస్థాయిలో ప్రచారం చేయాలి
- ప్రభుత్వ పథకాల లబ్ధిపై ప్రజలకు అవగాహన కల్పించాలి
- సచివాలయ కన్వీనర్లు, గృహ సారథుల సమావేశంలో నేతలు




సోమల: ప్రచార సామగ్రి అందిస్తున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, కల్లూరులో మాట్లాడుతున్న జింకా చలపతి

కుప్పం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయాలని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ భరత్ స్పష్టం చేశారు. బుధవారం పట్టణంలోని ఓ ప్రైవేట్ కల్యాణ మండపంలో సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లకు నిర్వహించిన శిక్షణ తరగతుల్లో ఆయన మాట్లాడారు. కుప్పం ఎమ్మెల్యేగా 36 ఏళ్లు, మూడ పర్యాయాలు ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబు నియోజకవర్గ ప్రజలకు చేసింది శూన్యమన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూర్చినట్లు వెల్లడించారు. కోవిడ్ సమయంలో కుప్పం వైపు చంద్రబాబు కనీసం కన్నెత్తి కూడా చూడలేదని విమర్శించారు. ఈ విషయాలను గృహ సారథులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం 'నువ్వే మా నమ్మకం జగన్' నినాదంపై అవగాహన కల్పించారు. నియోజవర్గ పార్టీ పరిశీలకు మొగసాల రెడ్డెప్ప మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలన, వైఎస్సార్‌సీపీ సర్కారు పరిపాలనలో తేడాను ప్రజలకు వివరించాలని కోరారు. సమావేశంలో పార్టీ మండల కన్వీనర్ మురుగేష్, ఎంపీపీ అశ్విని, జెడ్పీటీసీ సభ్యుడు శరవణ, సింగిల్ విండో చైర్మన్ తిమ్మెజీగౌడ్ పాల్గొన్నారు.

గుడుపల్లె: వైఎస్సార్‌సీపీని మరింత బలోపేతం చేసేందుకు గృహ సారథులు కృషి చేయాలని ఎమ్మెల్సీ భరత్ పిలుపునిచ్చారు. స్థానిక రాళ్లగంగమాంబ ఆలయం వద్ద నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్న పథకాలపై ఇంటింటా ప్రచారం చేయాలన్నారు.గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ రామకృష్ణ, ఎంపీపీ వరలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి ప్రతినిధులుగా ముందుకు వెళ్లండి

బైరెడ్డిపల్లె: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతినిధులుగా భావించి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే వెంకటేగౌడ పిలుపునిచ్చారు. స్థానిక హెచ్‌వీఎన్ కన్వెన్షన్ హాల్‌లో వలంటీర్లు, గృహసారథులతో సమావేశమయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి కుటుంబానికీ లబ్ధి చేకూరేలా ముఖ్యమంత్రి జగనన్న పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఆర్థిక సమస్యలు ఎదురైనా లెక్క చేయకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమానికి కృషి చేస్తున్నారని తెలిపారు. టీడీపీ నేతలకు సైతం పథకాలు అందిస్తూ దేశంలో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారని వెల్లడించారు. ప్రజల అండదండలు జగనన్నకే ఉన్నాయని, అందుకే లోకేష్ పాదయాత్రకు స్పందన లేదని వివరించారు. మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిని చేసేందుకు సమష్టిగా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప, జెడ్పీటీసీ సభ్యుడు ఆర్.కేశవులు, వైస్ ఎంపీపీలు నారాయణస్వామి, రూప, సర్పంచులు కృష్ణారెడ్డి, వెంకటేష్, బాలకృష్ణగౌడ్, నారాయణరెడ్డి, చంద్రమౌళి, రమణారెడ్డి, రేణుకా, ఝాన్సీలక్ష్మీ, నాగరత్నమ్మ, రవికుమార్ పాల్గొన్నారు.

మరింత బలంగా ప్రజల్లోకి ..

సోమల: పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న వైఎస్సార్‌సీపీని మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి కోరారు.బుధవారం మండలంలోని ఇరికిపెంట, సోమల, నెల్లిమంద, తమ్మినాయనిపల్లె, వల్లిగట్ల, కామిరెడ్డిగారిపల్లె, కందూరు పంచాయతీలలోని గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. సచివాలయాల మండల కన్వీనర్ రాశెట్టి మధు అధ్యక్షత వహించిన సమావేశంలో పెద్దిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల హామీల్లో 98శాతం నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ విషయాలను ప్రజలకు వివరించాలని సూచించారు. అనంతరం నా నమ్మకం నువ్వే జగన్ సామాగ్రిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ఈశ్వరయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్లు అమాస మోహన్, నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీలు ప్రభాకర, సయ్యద్‌బాషా, పార్టీ జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి సరస్వతమ్మ పాల్గొన్నారు.

రొంపిచెర్ల: రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పుంగనూరు నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు జింకా చలపతి పిలుపునిచ్చారు. స్థానిక ప్రైవేట్ కల్యాణ మండపంలో గృహసారథులు, వలంటీర్లుకు నిర్వహించిన శిక్షణ తరగతుల్లో ఆయన మాట్లాడారు. మంత్రి పెద్దిరెడ్డికి రాష్ట్రంలోనే రికార్డు మెజారిటీ తీసుకువచ్చేందుకు కృషి చేయాలన్నారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్ని కుట్రలు చేసినా మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి అవుతారని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు రెడ్డీశ్వర్ రెడ్డి, మంత్రి పీఏ మునితుకారం, సింగిల్‌విండో అధ్యక్షుడు దేవులపల్లె హరినాథరెడ్డి, వైస్ ఎంపీపీలు నూలు రెడ్డెప్ప, విజయశేఖర్, ఎంపీటీసీ సభ్యులు సీరాజున్నీసా, లక్ష్మీ, రమణమ్మ, సర్పంచ్‌లు ఇబ్రహీంఖాన్, నాగిరెడ్డి, అన్సర్‌బాషా, సుష్మా, సుధారాణి, హేమలత, వైఎస్సార్‌సీపీ నాయకులు చెంచురెడ్డి, కోటా వెంకటరమణ, చిన్న నాగరాజా, లక్ష్మయ్య, రామ నారాయణరెడ్డి, యర్రంరెడ్డి పాల్గొన్నారు.

పులిచెర్ల(కల్లూరు): కల్లూరు జెడ్పీ గెస్ట్‌హౌస్‌లో మండలంలోని వలంటీర్లు, గృహసారథులు సచివాలయ కన్వీనర్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. జింకా చలపతి మాట్లాడుతూ ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం ద్వారా చేకూరిన లబ్ధిని వివరించాలన్నారు. కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు ఉంటుందని తెలిపారు. పాల ఏకరి కార్పొరేషన్ చైర్మన్ మురళీధర్, పెద్దిరెడ్డి, ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి పీఏ మునితుకారాం, ఎంపీ మిథున్‌రెడ్డి పీఏ బాలకృష్ణ రాజు, ఎన్ఎస్ రెడ్డి ప్రకాష్, రెడ్డీశ్వరరెడ్డి, వల్లివేడు రాజారెడ్డి, మర్వత్ భాషా, నాగరాజప్రసాద్, షుకూర్, రాణెమ్మ, రెడ్డి అహమ్మద్ పాల్గొన్నారు.

పన్ను వసూలుపై ప్రత్యేక దృష్టి



కమిషనర్ నరసింహప్రసాద్‌రెడ్డి

పుంగనూరు: కౌన్సిలర్లు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు సమష్టిగా పన్ను వసూలుపై ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ నరసింహప్రసాద్‌రెడ్డి కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఆస్తి పన్ను రూ2.4 కోట్లు, నీటి పన్ను రూ.1.13 కోట్లు బకాయి ఉన్నట్లు వెల్లడించారు. ఈ క్రమంలో ప్రజలు సైతం సకాలంలో పన్నులు చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని సూచించారు.

రోడ్డు నిబంధనలపై అవగాహన



మాట్లాడుతున్న హెడ్ కానిస్టేబుల్ మునిప్రసాద్

సోమల: స్థానిక ఎస్‌కేవీఎస్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు రహదారి భద్రత నియమాలపై హెడ్ కానిస్టేబుల్ ముని ప్రసాద్ బుధవారం అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ తప్పని సరిగా ధరించాలని సూచించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించాలని, అత్యవసర నంబర్లను తెలుసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ గంగాధరంనాయుడు, ఎన్ఎస్ఎస్ ప్రొగ్రామ్ అధికారి జయరామ్ పాల్గొన్నారు.

కష్టపడి చదివితే ఉత్తమ ఫలితం



తల్లిదండ్రులతో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ సరళ

రొంపిచెర్ల: పదోతరగతి విద్యార్థులు కష్టపడి చదివితే ఉత్తమ ఫలితం సాధించవచ్చని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ సరళ తెలిపారు. మంగళవారం రాత్రి ఆమె పలువురు విద్యార్థుల ఇళ్లకు వెళ్లారు. సక్రమంగా చదువుతున్నారా లేదా తనిఖీ చేశారు. తల్లిదండ్రులు కూడా బాధ్యతాయుతంగా ఉండాలని, పిల్లలను దగ్గరుండి చదివించాలని సూచించారు.

వైఎస్సార్‌సీపీతోనే అభివృద్ధి



ప్రారంభించిన షాపింగ్ కాంప్లెక్స్ వద్ద ఎమ్మెల్యే వెంకటేగౌడ, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు తదితరులు

వి.కోట: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే వెంకటేగౌడ, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు తెలిపారు. బుధవారం పట్టణంలోని సెంటర్ బస్టాండులో రూ.52 లక్షల వ్యయంతో షాపింగ్ కాంప్లెక్స్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ పీఎస్ లక్ష్మి పాల్గొన్నారు. ప్రారంభోత్స కార్యక్రమంలో జెడ్పీ చైర్మెన్, ఎమ్మెల్యే చేతుల మీధుగా అధికారులు

గడప గడపకు..

పట్టణంలోని కుప్పంరోడ్డు, వినాయకనగర్, ముదిమడుగు, మార్కెట్ వెనుక భాగం, కేజీఎఫ్ రోడ్డులో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్ పాల్గొన్నారు. మొత్తం 250 ఇళ్లకు వెళ్లి సంక్షేమ బావుటాల బుక్‌లెట్ అందించారు. స్థానిక సమస్యలు తెలుసుకుని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల కారణంగా పేదలు నష్టపోయారన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో కులాలు, మతాలు, పార్టీలక అతీతంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని వెల్లడించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ హేమంత్ కుమార్ , జెడ్పీ చైర్మన్ ప్రత్యేక సలహదారు ఎస్ఏ గౌస్, ఎంపీపీ యువరాజు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి పీఎస్ నాగరాజు, పార్టీ మండల కన్వీనర్ బాలగురునాథ్, వైస్ ఎంపీపీ తమీమ్‌ఖాన్, సింగిల్‌విండో చైర్మన్ ధవనంభక్త, ఏఎంసీ వైస్ చైర్మన్ ఆంజనేయులు, ఎంపీటీసీ సభ్యులు లావణ్య హరికుమార్, కళాశాల కమిటీ చైర్మన్ అమరనాథ్, వైస్ సర్పంచ్ అక్మల్ పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ల కెపాసిటీ పెంపునకు చర్యలు

శాంతిపురం: వి.కోట, రామకుప్పం, శాంతిపురం మండలాల పరిధిలో ఉన్న 24 సబ్‌స్టేషన్లలో ఈ నెల 15వ తేదీ వరకు రోజూ నాలుగు గంటలపాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుంది. దీనిపై రెస్కో చైర్మన్ సెంథిల్‌కుమార్ మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ట్రాన్స్‌ఫార్మర్ల కెపాసిటీ పెంచుతున్నట్లు తెలిపారు. అందులో భాగంగా శాంతిపురం, రామకుప్పం, కస్తూరి నగరం, కనుమలదొడ్డి ఫీడర్ల పరిధిలో ఉదయం 6 నుంచి 8 గంటల వరకు, మధ్యాహ్నం 12 నుంచి 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. శివరామపురం, వి.కోట, ఆరిమానుపెంట ఫీడర్లలో ఉదయం 8 నుంచి 10 వరకు, మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని వెల్లడించారు. అలాగే రాళ్లబూదుగూరు, పడిగలకుప్పం, సుద్దలకుప్పం ఫీడర్ల పరిధిలో ఉదయం 10 నుంచి 12, సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు విద్యుత్ ఉండదని వివరించారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

టిడ్కో ఇళ్ల రిజిస్ట్రేషన్ పూర్తి



గూడూరుపల్లె వద్ద నిర్మించిన టిడ్కో ఇళ్లు

పుంగనూరు: పట్టణ సమీపంలోని గూడూరుపల్లె వద్ద నిర్మించిన టిడ్కో గృహాలు రిజిస్ట్రేషన్ల ప్రక్రియను పూర్తి చేశామని మున్సిపల్ కమిషనర్ నరసింహప్రసాద్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ 1,536 ఇళ్లు నిర్మిస్తే, ఇప్పటి వరకు 1,518 గృహాలను లబ్ధిదారుల పేరున రిజిస్ట్రేషన్లు చేయించామన్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు త్వరలోనే గృహప్రవేశాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. టిడ్కో ఇళ్ల వద్ద రూ.12 కోట్లతో మౌలిక వసతులు కల్పించినట్లు వివరించారు. రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటించామన్నారు. మిగిలిన లబ్ధిదారులు కూడా త్వరితగతిన రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు.

గృహ నిర్మాణ పనులు వేగవంతం



లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ సుధాకర్

చౌడేపల్లె: జగనన్న ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఎంపీడీఓ సుధాకర్ ఆదేశించారు. బుధవారం దుర్గసముద్రం పంచాయతీ పరిధిలోని లబ్ధిదారులతో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం తరఫున సహకారం అందిస్తామని, ఉగాది నాటికి గృహ ప్రవేశం చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. పనులు పూర్తయిన వెంటనే బిల్లులు చెల్లిస్తున్నట్లు వెల్లడించారు. అలాగే ఉపాధి హామీ కింద 90 పనిదినాల ద్వారా ఆర్థిక ప్రోత్సాహం అందిస్తున్నామని వివరించారు. ఇందుకోసం లబ్ధిదారులు సంబంధిత ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్‌ను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ మణి, వర్క్ ఇన్‌స్పెక్టర్ భూపతి పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం ప్రారంభం



అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ ఉషారాణి

రామకుప్పం: మండలంలోని కృష్ణరాజపురంలో మినీ అంగన్‌వాడీ కేంద్రాన్ని సర్పంచ్ ఉషారాణి బుధవారం ప్రారంభించారు. నాలుగేళ్లుగా ఈ గ్రామంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్ లేకపోవడంతో మూతపడింది. ఈ విషయాన్ని ఎమ్మెల్సీ భరత్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన ఉన్నతాధికారులతో మాట్లాడారు. దీంతో అంగన్‌వాడీ కార్యకర్తను నియమించారు. కేంద్రం పునఃప్రారంభించడం వల్ల గ్రామంలోని చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు సక్రమంగా పౌష్టిహారం అందే వెసులుబాటు వచ్చిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు మోహన్‌రెడ్డి, గంగయ్య, మోహన్, సుబ్రమణ్యం, అశోక్, రమేష్ పాల్గొన్నారు.

నేడు వాహనాల వేలం

పలమనేరు: వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను గురువారం ఉదయం 10 గంటలకు సెబ్ పోలీస్ స్టేషన్ వద్ద వేలం వేయనున్నట్లు ఎస్ఐ ఎల్లయ్య తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఆసక్తిగలవారు నిర్దేశిత డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనవచ్చన్నారు.

రేపు మదనపల్లెలో జాబ్‌మేళా



ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి

పుంగనూరు: రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మదనపల్లె బీటీ కళాశాలలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఎంపీ మిథున్‌రెడ్డి వివిధ కంపెనీలతో మాట్లాడి మేళా ఏర్పాటు చేస్తున్నారన్నారు. పదోతరగతి చదివిన వారు కూడా జాబ్‌మేళాకు హాజరుకావచ్చని సూచించారు. పుంగనూరు, మదనపల్లె, పీలేరు, తంబళ్లపల్లె నియోజకవర్గాల్లోని నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వైద్యశిబిరంలో 258 మందికి పరీక్షలు



వైద్యులతో మాట్లాడుతున్న ఎంపీపీ రెడ్డెప్ప

బైరెడ్డిపల్లె: భారతీయ అంబేడ్కర్ సేన ఆధ్వర్యంలో నారాయణ హృదయాలయ వారి సహకారంతో బుధవారం నిర్వహించిన వైద్య శిబిరంలో 258 మందికి పరీక్షలు నిర్వహించారు. 16 మందికి గుండె సంబధిత వ్యాధులు ఉన్నట్లు గుర్తించారు. వారికి ఆరోగ్యశ్రీ పథకం కింద శస్త్ర చికిత్స చేయనున్నట్లు వైద్యులు తెలిపారు. ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప, సేన రాష్ట్ర కన్వీనర్ గణపతి, జిల్లా గౌరవాధ్యక్షుడు దొరస్వామి, కన్వీనర్ బాలచంద్ర పాల్గొన్నారు.

చిరుధాన్యాల సాగుపై శిక్షణ

పులిచెర్ల(కల్లూరు): ఎంపీడీఓ కార్యాలయంలో మహిళా రైతులకు బుధవారం చిరుధాన్యాలపై సాగుపై శిక్షణ ఇచ్చారు. జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయశాఖాధికారి లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ అధిక విస్తీర్ణంలో చిరుధాన్యాల సాగు చేపట్టేందుకు మహిళలు ముందుకురావాలని కోరారు. కార్యక్రమంలో ఏఓ హరిప్రసాద్ పాల్గొన్నారు.

రొంపిచెర్ల: చిరుధాన్యాల సాగుతో తక్కువ పెట్టుబడికే అధిక ఆదాయం పొందవచ్చని చిత్తూరు వ్యవసాయ శిక్షణ కేంద్రం వ్యవసాయ సంచాలకులు నాగ పద్మిని తెలిపారు. చిరుధాన్యాలను ఆహారంగా తీసుకుంటే ఆరోగ్యంగా జీవించవచ్చని సూచించారు. ఈ దిశగా మహిళా రైతులు ఆలోచించాలని కోరారు. కార్యక్రమంలో ఏఓ సుధారాణి, ఏఈఓ ఖాదర్‌వలీ, సహాయకులు వెంకటరమణ నాయక్, సుజాత, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

అభివృద్ధి 'బడ్జెట్'కు ఆమోదం



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పవిత్ర

పలమనేరు: పురపాలక అభివృద్ధే అజెండా బుధవారం ప్రవేశపెట్టిన 2023–24 బడ్జెట్‌కు మున్సిపల్ కౌన్సిల్ ఆమోదం తెలిపింది. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ పవిత్ర మురళీకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కమిషనర్ కిరణ్‌కుమార్ బడ్జెట్ ప్రవేశపెట్టారు. ప్రారంభపు నగదు, బ్యాంకు రెవిన్యూ పద్దుకు సంబంధించి బడ్జెట్ అంచనా రూ.6,09,33,827గా పేర్కొన్నారు. శాఖల వారీగా ఖర్చులను వివరించారు. బడ్జెట్‌లో మురికివాడల అభివృద్ధికి 41శాతం, ఎస్సీలకు 15, ఎస్టీలకు7.5, స్త్రీశుసంక్షేమానికి 5, వికలాంగులకు 3శాత కేటాయింపులు ఉన్నట్లు వివరించారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు చాన్మా కమాల్, కిరణ్‌కుమార్, కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.



సమావేశంలో కౌన్సిలర్లు, అధికారులు